ఏదులాపురం మున్సిపల్ కమిషనర్‌తో
నేడు 'సాక్షి' ఫోన్ ఇన్


ఆళ్ల శ్రీనివాసరెడ్డి

ఖమ్మంరూరల్: కొత్తగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పాటుపడేలా 'సాక్షి' నిర్ణయించింది. ఈమేరకు ప్రజలు తమ సమస్యలను నేరుగా కమిషనర్‌కు వివరించేందుకు గాను 'ఫోన్ ఇన్' నిర్వహిస్తోంది. ఆస్తి పన్ను, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు తదితర సమస్యలపై ప్రజలు వివరిస్తే వాటి పరిష్కార మార్గాలపై కమిషనర్ సమాధానమిస్తారు.

సాక్షి ఫోన్ ఇన్

తేదీ : 25 - 03 - 2025, మంగళవారం
సమయం : ఉదయం 10నుంచి 11గంటల వరకు
ఫోన్ చేయాల్సి నంబర్ :
95156 85413

యువ ఉపాధికి ఊతమిచ్చేలా..

రాజీవ్ యువవికాస పథకంతో సబ్సిడీ రుణాలు
- నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పన
- ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రభుత్వం



రాజీవ్ యువ వికాసం వెబ్‌సైట్

ఖమ్మంమయూరిసెంటర్: ఉన్నత చదువులు చదివి ఉద్యోగం, ఉపాధి దొరకని నిరుద్యోగ యువతకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం' పేరిట నూతన పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకంలో భాగంగా ఎస్సీ, బీసీ, మైనారిటీ, ఎస్టీ కార్పొరేషన్‌లు, ట్రైకార్ ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు సబ్సిడీ రుణాలు అందించనుంది. ప్రస్తుతం ఈ పథకంతో రుణాలు పొందేందుకు అర్హులైన యువత నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను మాత్రమే స్వీకరిస్తున్నారు.

ఆన్‌లైన్ ఓపెన్..

ఈ పథకంతో సబ్సిడీ రుణాలు పొందేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తోంది. మంగళవారం నుంచి రాజీవ్ యువ వికాసం వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు చివరితేదీగా ప్రభుత్వం ప్రకటించింది. దీంతో జిల్లాలోని మీసేవా కేంద్రాల్లో ఈ పథకానికి దరకాస్తు చేసుకునే వారు క్యూ కడుతున్నారు. పథకం ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు యువత ఆసక్తి చూపిస్తున్నారు.

మూడు కేటగిరీలు..

ఈ పథకం ద్వారా మూడు కేటగిరీల్లో ఆర్థిక సాయం అందించనున్నారు. కేటగిరీ–1 కింద రూ.లక్ష ఆర్థిక సాయం అందుతుంది. ఇందులో 20 శాతం లబ్ధిదారులు చెల్లిస్తే 80 శాతం ప్రభుత్వం భరిస్తుంది. కేటగిరీ–2లో రూ.2 లక్షల వరకు ఆర్థికసాయం ఇందులో 70 శాతం సబ్సిడీ పోగా, లబ్ధిదారుడు 30 శాతం సమకూర్చుకోవాలి. కేటగిరీ–3 కింద రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఆర్థిక సాయం 60 శాతం ప్రభుత్వ సబ్సిడీ ఉండనుండగా 40 శాతం లబ్ధిదారుడి వాటాగా చెల్లించాలి. ఈ వాటాధనాన్ని లబ్ధిదారులు స్వయంగా లేదా బ్యాంకుల నుంచి గానీ సమకూర్చుకోవచ్చు.

ఇవి తప్పనిసరి..

రాజీవ్ యువవికాసం పథకం ద్వారా లబ్ధి పొందేందుకు పలు సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంది. లబ్ధిదారుడి ఆధార్ నంబర్ నమోదు చేస్తే దరఖాస్తు ఓపెన్ అవుతుంది. దరఖాస్తులో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్‌కార్డు, పాన్ కార్డు పత్రాలను తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంది. పాస్‌పోర్ట్ ఫొటో, లబ్ధిదారుడి ఫోన్ నంబర్‌ను నమోదు చేయాలి. ఇక రేషన్‌కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల్లో ఒకరికి మాత్రమే ఈ పథకంకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది.

యూనిట్లు ఇలా..

వ్యవసాయ అంశాలు : ఎద్దుల బండ్లు, ఆయిల్ ఇంజిన్, పంప్ సెట్, ఎయిర్ కంప్రెషర్, పత్తి సేకరణ యంత్రం, వేరుశనగ మిషన్, వర్మీ కంపోస్ట్, ఆయిల్‌పాం పంట యూనిట్లుగా ఉన్నాయి.
పశుపోషణ : గేదెలు, ఆవులు, డైరీ ఫారం, కోడిగుడ్లు, చేపలు, మేకలు, పాల వ్యాపారం, పౌల్ట్రీ ఫారం, గొర్రెల పెంపకం.
సొంత వ్యాపారం : ఎయిర్ కూలర్లు, స్టీల్ సామాన్లు, ఆటోమొబైల్, బేకరీ, గాజుల దుకాణం, హెయిర్ కటింగ్ షాపు, బుట్టల తయారీ, బ్యూటీ పార్లర్, జనరల్ స్టోర్, ఇటుకలు తయారీ, డిష్ టీవీల ఏర్పాటు, వడ్రంగి షాపు, సీసీ కెమెరాల రిపేర్‌షాపు, ఎలక్ట్రిక్ షాపు, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ కేంద్రం, మగ్గం టైలరింగ్, చెప్పులు అమ్మే దుకాణం, పండ్ల వ్యాపార కేంద్రం, పండ్ల రసాలు, బట్టలు, కిరాణం జనరల్‌స్టోర్, జనరేటర్, గిఫ్ట్ ఆర్టికల్స్, బంగారు నగల దుకాణం, పిండి గిర్ని కేంద్రం, హోటల్ ఏర్పాటు, ఐస్ క్రీమ్ పార్లర్, ఐరన్, లేడీస్ కార్నర్, లాండ్రీ షాపు డ్రై క్లీనింగ్, పేపర్ ప్లేట్ల తయారీ, లైట్స్ డెకరేషన్ సౌండ్ సిస్టం, అగరబత్తుల తయారీ, మినీ సూపర్ బజార్, మెడికల్ అండ్ జనరల్ స్టోర్లతో పాటు మరో 40కి పైగా యూనిట్లను స్వయం ఉపాధి కింద ఏర్పాటు చేసుకోవచ్చు.

రేషన్‌కార్డుతో ముడిపెట్టొద్దు



నేలకొండపల్లి: యువతకు అన్యాయం జరగకుండా ఈ పథకాన్ని రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా వర్తింపచేయాలి. పథకంలో రాజకీయ జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలి. అలాగే, అర్హులందరికీ కొత్త కార్డులు అందించాలి – ఎం.శ్రీనాథ్‌రెడ్డి, ఏఐవైఎఫ్ డివిజన్ కార్యదర్శి, పాలేరు

సద్వినియోగం చేసుకోవాలి...



ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి. యువత భవిష్యత్‌ను మార్చేందుకు ఉపాధి అవకాశలు కల్పిస్తుంది. గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం. అర్హత కలిగిన యువతకు పథకం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. – బచ్చలకూరి నాగరాజు, సేవాదళ్ కన్వీనర్, పాలేరు

దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి



రాజీవ్ యువ వికాసం పతకంలో దివ్యాంగులకు ఎక్కువగా అవకాశాలు కల్పించాలి. బ్యాంకర్ల నుంచి రాయితీ ఇప్పించే పనులు కూడ ప్రభుత్వమే తీసుకోవాలి. ఎలాంటి షరతులు లేకుండా రుణాలు అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – పీవీ.చలమయ్య, టీడీజేపీసీ చైర్మన్, నేలకొండపల్లి

సీహెచ్‌సీని పరిశీలించిన కాయకల్ప బృందం


వైద్యాధికారులు, సిబ్బందితో బృందం ప్రతినిధులు

నేలకొండపల్లి: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను కాయకల్ప బృందం పరిశీలించింది. సోమవారం సీహెచ్‌సీని కాయకల్ప బృందం అధికారి డాక్టర్ సాయి వర్ధన్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో కనీస సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ మేరకు ఆస్పత్రికి ప్రహరీ గోడ కూడ లేకపోవడం, పరికరాలు, వాటి నిర్వహణ, వైద్యులకు సరిపడా గదులు, క్వార్టర్స్ లేకపోవటం, ఎక్స్‌రే ప్లాంట్ అందుబాటులో లేకపోవడం తదితర అంశాలపై బృందం అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాయకల్ప నిధులు వచ్చే అవకాశాలు కనిపించటం లేదని సమాచారం. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. బృందం సభ్యురాలు సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ శైలజా, వైద్యాధికారులు మంగళ, కె.రాజేష్, డాక్టర్.శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లు ప్రారంభించాలి

నేలకొండపల్లి: యాసంగిలో రైతులు సాగు చేసిన ధాన్యం కోతలు మొదలైనందున వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కౌలురైతుల సంఘం నాయకుడు కాశిబోయిన అయోధ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కేంద్రాలు మొదలుకాకపోవడంతో కల్లాల వద్దే దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు రైతులు నష్టపోకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. సంఘం నాయకులు లింగం నాగేశ్వరరావు, అడపా మైసయ్య, కొరివి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ కార్యదర్శిగా జ్వాల

ఖమ్మంమయూరిసెంటర్: సీపీఐ ఖమ్మం 51వ డివిజన్ కార్యదర్శిగా జ్వాల నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు పార్టీ డివిజన్ సభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని నరసింహారావు తెలిపారు.

టీబీపై అవగాహన

కామేపల్లి: ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా సోమవారం కామేపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యాన టీబీపై అవగాహన కల్పించారు. శిరీష, తనూష, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, లక్ష్మీ ఉన్నారు.

వితరణలు..

మధిర పాలిటెక్నిక్‌కు ల్యాబ్ సామగ్రి, మిషనరీ

ఖమ్మం సహకారనగర్: మధిరలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మెకానికల్ విభాగం ల్యాబ్‌కు రూ.10లక్షల విలువైన సామగ్రి, మిషనరీని ఖమ్మం ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అందజేశారు. ఈమేరకు కృష్ణను పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సాంబశివరావుకు సోమవారం సన్మానించారు. ఎస్‌బీఐటీలో మెకానికల్ డిపార్ట్‌మెంట్‌ను ఉపసంహరించుకున్న నేపథ్యాన విలువైన సామగ్రిని మధిర పాలిటెక్నిక్ కళాశాలకు అందించినట్లు కృష్ణ తెలిపారు. అకడమిక్ డైరెక్టర్లు ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.


ఖమ్మం సహకారనగర్: కృష్ణను సన్మానిస్తున్న పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సాంబశివరావు

దివ్యాంగుడికి వీల్‌చైర్..

కామేపల్లి: మండలంలోని లాల్యతండా ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగ విద్యార్థికి ఖమ్మం చేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్‌చైర్‌ను అందించారు. హెచ్‌ఎం సురేష్‌కుమార్, సభ్యులు కృష్ణయ్య ఉన్నారు.


కామేపల్లిలో..

మెకానిక్‌కు ఆర్థికసాయం

ఖమ్మంఅర్బన్: ఖమ్మంకు చెందిన టూ వీలర్ మెకానిక్ నాగుల్ పాషా ఇటీవల ప్రమాదంలో గాయపడగా ఖమ్మం నగర టూవీలర్ మెకానిక్ యూనియన్ బాధ్యులు సోమవారం రూ.13వేల ఆర్థికసాయం అందజేశారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో కుటుంబ పోషణకు ఇబ్బంది ఎదురుకాకుండా మెకానిక్‌లు సమకూర్చిన నగదును ఎస్‌కే.సుభాని చేతుల మీదుగా అందించారు. అధ్యక్షుడు వంగాల కొండలరావు, బ్రహ్మం, మురళి, నాగేశ్వరరావు, లాలయ్య ,శేషు, నాగరాజు, అబ్బాస్, సత్యనారాయణ, కుషీద్, రాంబాబు పాల్గొన్నారు.


ఖమ్మంఅర్బన్: ఆర్థికసాయం అందజేస్తున్న యూనియన్ బాధ్యులు

అథ్లెటిక్స్ టోర్నీలో కేఎండీసీ విద్యార్థుల ప్రతిభ


క్రీడాకారులతో యజమాన్యం, అధ్యాపకులు

ఖమ్మం స్పోర్ట్స్: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఖమ్మంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ నెల 23న హైదరాబాద్‌లో జరిగిన పోటీల్లో ఎస్.గోపీచంద్, ఏ.గౌతమ్, డి.వివేక్, బి.వీరభద్రం ప్రతిభ కనబర్చగా, ఇందులో గౌతమ్, గోపీచంద్ హర్యానాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని కళాశాల చైర్మన్ ఎం.నిరంజన్‌రెడ్డి, కరస్పాండెంట్, సెక్రటరీ కోట అప్పిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ.రమణారావు, పీడీ ఉపేందర్, అధ్యాపకులు రంగారావు, కల్పన సోమవారం అభినందించారు.

విలు విద్య పోటీల్లో..


విద్యార్థులతో డైరెక్టర్ కార్తీక్

ఖమ్మం సహకారనగర్: ఇటీవల ముంబైల్‌లో ఇస్కాన్ ఆధ్వర్యాన నిర్వహించిన విలు విద్య పోటీల్లో ఖమ్మం న్యూవిజన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభక నబరిచారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో పతకాలు సాధించిన జి.కన్సికరెడ్డి, దీప్తి, కె.ప్రతీక, సరయు, యశ్వితను అకడమిక్ డైరెక్టర్ సీహెచ్.కార్తీక్ అభినందించారు. ప్రిన్సిపాళ్లు అబాద్ అలీ, మాధవి, కోఆర్డినేటర్లు లలిత, లావణ్య పాల్గొన్నారు.

పొదుపుగా సాగునీరు..

నేలకొండపల్లి: ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని తహసీల్దార్ జె.మాణిక్‌రావు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో పొలాలను ఎంపీడీఓ ఎర్రయ్యతో కలిసి సోమవారం పరిశీలించిన ఆయన కాల్వల ద్వారా అందుతున్న నీటి వివరాలు తెలుసుకున్నారు. వారబందీ విధానంలో నీరు విడుదలవుతున్నందున సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వ్యాపారులను ఆదుకోవాలి

ఖమ్మం మామిళ్లగూడెం: రాష్ట్ర ప్రభుత్వం రూ.70 కోట్లు ఖర్చు చేసి ఇస్తున్న ఇఫ్తార్‌విందులను విరమించుకుని ముస్లిం చిరు వ్యాపారులను ఆదుకోవాలని పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ షేక్ అబ్దుల్ రహమాన్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రజాధనం వృథా చేయకుండా పేద ముస్లింల ఉపాధికి సాయం అందించాలని కోరారు.

పన్నుల వసూళ్లలో వేగం పెంచాలి


మాట్లాడుతున్న కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పన్నుల వసూళ్లను కమిషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపునకు వారం రోజులు గడువు మాత్రమే మిగిలి ఉందని, పన్నుల వసూళ్లల్లో వేగం పెంచాలన్నారు. ఆర్‌ఐ, బిల్లు కలెక్టర్లు ఉదయం 8 గంటలలోపు క్షేత్ర స్థాయిలోకి వెళ్లాలని, కమర్షియల్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రెడ్ నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా పన్నులు చెల్లించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు కౌన్సిల్ సమావేశం

కేఎంసీ 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌పై మంగళవారం కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులంతా సమయ పాలన పాటించి హాజరుకావాలని కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. సోమవారం కమిషనర్ తన ఛాంబర్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందే అధికారులంతా కార్యాలయంకు చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ కృష్ణాలాల్, ఏవో శివలింగం, ఏసీపీ వసుందర, ఉద్యానఅధికారిణి బి.రాధిక, టీఎంసీ సుజాత పాల్గొన్నారు.

అభివృద్ధికి పన్నులే ఆధారం..


పన్ను వసూలు చేస్తున్న కమిషనర్ శ్రీనివాసరెడ్డి

ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం వెంకటగిరి, గుదిమళ్లలో పారిశుద్ధ్యం పనులు, ఇంటి పన్నుల వసూళ్ల తీరును ఆయన పరిశీలించారు. వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, డ్రెయినేజీలో మురుగునీటిని సిబ్బందితో తొలగింపజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, ఇతర సమస్యలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల వార్డు అధికారులు కూడా సమయ పాలనపాటిస్తూ వార్డుల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని, విధుల్లో అలసత్వం వహిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం 46వ డివిజన్ పరిధిలోని సారథి నగర్‌కు చెందిన మన్నే సంగమ్మ, దాసరి పద్మకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పొరేటర్ కన్నం వైష్ణవి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసుతో ఈ చెక్కులు మంజూరయ్యాయన్నారు. నాయకులు షేక్ రజ్జి, బాణాల లక్ష్మణ్, కన్నం ప్రసన్నకృష్ణ, దేవర వెంకన్న, శనిగరం ఉప్పలయ్య, కాటం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీమా చెక్కు

రఘునాథపాలెం: రఘునాథపాలెం మండలం పరికలబోడు తండాకు చెందిన రైతు భూక్యా రవి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆరు నెలల క్రితం ఆయన రూ.20 వేలతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోగా.. రూ.3.99లక్షల బీమా పరిహారాన్ని కంపెనీ ప్రతినిధులు సోమవారం రవి భార్య రాధకు అందజేశారు. కంపెనీ బాధ్యులు, స్థానికులు సతీష్‌కన్నా, సురేష్‌కుమార్, షేక్ ఫయాజ్, ఏ.శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, బాబురావు, శివలాల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి


ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

తిరుమలాయపాలెం: మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా ఆందోళన చేపట్టారు. కార్యదర్శి బండి రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బషీరుద్దీన్, మండల కార్యదర్శి శ్రీను, నాయకులు దాసరి మహేందర్, నాగేశ్వరరావు, నరసయ్య, వెంకన్న, వీరన్న, వేగినాటి మంగతాయి, సుగుణమ్మ, వెంకటేష్, రాము, రమేష్, గురువయ్య, ఉపేందర్, ఖాసీం, శ్రీనివాస్, లింగయ్య, వీరభద్రం, రవి, ప్రసాద్, బాబురావు, నిర్మల్ రావు పాల్గొన్నారు.

హెల్త్‌కార్డులు పొందాలి


హెల్త్‌కార్డుల జారీని ప్రారంభిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: ప్రతీ జర్నలిస్టు కుటుంబం తప్పకుండా హెల్త్‌కార్డులు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి కోరారు. సోమవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మూడు రోజుల పాటు కొనసాగనున్న జర్నలిస్టుల హెల్త్ కార్డు జారీ ప్రక్రియ క్యాంప్ కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, నాయకులు చక్రవర్తి, రాంబాబు, గోపి ఉన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మంఅర్బన్: నగరంలోని 10వ డివిజన్ ఇందిరానగర్ పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ వేడుకలకు సంబంధించిన పోస్టర్లను సోమవారం దేవాలయంలో ఆవిష్కరించారు. ఈఓ వీవీ.నరసింహారావు, కార్పొరేటర్ చావా మాధురి, నారాయణరావు, కొత్త రవి, కుతుంబాక పుల్లయ్య, బసవయ్య, కోమలి, అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

టీఎన్జీవోస్ నగర అధ్యక్షుడిగా ప్రభాకరాచారి



ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్ నగర అధ్యక్షుడిగా బెజ్జంకి ప్రభాకరాచారి ఏకగ్రీవంగా ఎన్నికై నట్టు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదన శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం రాత్రి సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గాప్రసాద్, జెడ్ఎస్ జైపాల్, విజయ్ కుమార్, శ్రీధర్ సింగ్, తాళ్లూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

నివాళి..

కామేపల్లి: మండలంలోని పండితాపురం గ్రామానికి చెందిన కొండాయిగూడెం పీఏసీఎస్ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు తండ్రి వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం దశదిశ కర్మ కార్యక్రమానికి పలువురు నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియానాయక్, సండ్ర వెంకటవీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం ఏఎంసీ చైర్మన్ యార్లగడ్డ హన్మంతరావు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, తెలంగాణ వ్యవసాయ, రైతుల కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

తిరుమలాయపాలెం: మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, విశ్వహిందూ పరిషత్ జిల్లా మాజీ అధ్యక్షుడు దాచేపల్లి విశ్వనాథం మృతి చెందగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు, నాయకులు రవికుమార్, అంజయ్య, సుదర్శన్, మిశ్రా, ప్రసాద్, ప్రవీణ్, ఉపేందర్ ఉన్నారు.

ఆకట్టుకుంటున్న 'వసుధ'


ఆభరణాలు పరిశీలిస్తున్న మహిళలు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం బైపాస్ రోడ్డులోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న వసుధ ఫ్యాషన్స్ అండ్ లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ నగర వాసులను ఆకట్టుకుంటోంది. ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్, జైపూర్, కలకత్తా, మధ్యప్రదేశ్, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల ప్రముఖ డిజైనర్లు రూపొందించిన గోల్డ్, సిల్వర్ జ్యూయలరీ, శారీస్, కుర్తాస్, గృహ అలంకరణ సామగ్రి అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్, సీతాకాంత్ తెలిపారు. మంగళవారం రాత్రి 9గంటల వరకు ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.

ఇఫ్తార్ విందు


పువ్వాడకు పండు తినిపిస్తున్న ముస్లింలు

ఖమ్మం మామిళ్లగూడెం: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఖమ్మం బీకేబజార్ మసీద్‌లో సోమవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌విందుకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, కార్పొరేటర్ మక్బూల్, నాగండ్ల కోటేశ్వరరావు, తోట రామారావు, సోహైల్, ముజాహిద్, తౌసిఫ్, పాషా, ఫిరోజ్, కపిల్ మున్నా, చోటు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎస్ఈలకు సన్మానం


సన్మానిస్తున్న యూనియన్ ప్రతినిధులు

ఖమ్మంవ్యవసాయం: విద్యుత్ ఉద్యోగుల సంఘం(327) ఆధ్వర్యంలో బదిలీ అయిన, నూతనంగా విధుల్లో చేరిన ఖమ్మం ఎస్ఈలకు సోమవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. ఖమ్మం నగరంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు మందపాటి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన బదిలీ అయిన ఎ.సురేందర్, నూతన ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారిలకు ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. అకౌంట్స్ అధికారి శ్రీధర్, గాదె మోహన్ రెడ్డి, యూనియన్ జిల్లా కార్యదర్శి సీతారాం గోపాల్, మందడపు శ్రీనివాసరావు, రవికుమార్, ప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి..

ఖమ్మం మామిళ్లగూడెం: నూతనంగా ఎన్నికైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావును పార్టీ జిల్లా కార్యాలయంలో నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు, మంద సరస్వతి, గెంటేలా విద్యాసాగర్, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు సుబ్బారావు, కనుమర్లపూడి ఉపేందర్ రావు, ఒక్కలంక సుబ్రహ్మణ్యం, వేల్పుల సుధాకర్, మేకల నాగేందర్, ఈశ్వరప్రగడ లలిత, రుద్రగాని మాధవ్ గౌడ్, వెంకటనారాయణయాదవ్, నక్కల రవి గౌడ్, సురేష్ గౌడ్, రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, ఉపేందర్, మధు, యుగంధర్, రామారావు, రజినీరెడ్డి ఉన్నారు.

నేడు సంత వేలం

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలులో ప్రతీ శనివారం నిర్వహించే వారాంతపు సంతకు వేలం పాటను మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీఓ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్1 నుంచి మార్చి 31 వరకు సంవత్సర కాలానికి వేలం నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని తెలిపారు.

మంత్రి తుమ్మలను కలిసిన నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన నేపథ్యాన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మాదిగ సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో మంత్రిని వారు కలిశారు. తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్, నాయకులు ఇటికల లత, కూసపాటి శ్రీనివాస్, కుక్కల వెంకటరమణ, చిలపాక రమణ, జంగం వెంకయ్య, సగ్గుర్తి వంశీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

కామేపల్లి: మండలంలోని పింజరమడుగు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యాన భూమిపూజ నిర్వహించారు. నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, పాటిబండ్ల ప్రసాద్, పుట్టల వెంకటేశ్, గద్దపాటి నాగరాజు, చిప్పలపల్లి మధు, మునగాలేటి ముత్తయ్య, నరేశ్ పాల్గొన్నారు.

ఉగాది పురస్కారం అందజేత

ఖమ్మంవ్యవసాయం: సేంద్రియ వ్యవసాయంపై కృషి చేస్తున్న జిల్లాకు చెందిన సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావుకు ఉగాది పురస్కారం దక్కింది. గోఆధారిత సేంద్రియ వ్యవసాయంపై వరంగల్ జిల్లాలోని గుడెప్పాడులో సో మవారం నిర్వహించిన ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నల్లగొండ జిల్లాల స్థాయి సదస్సులో పురస్కారం అందజేశారు.